# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 397 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.27.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26**

2027లో జరిగే గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సీఎం రేవంత్ ఇవాళ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ ఏడాది జనవరి ఫిబ్రవరి, లో యూపీలోని ప్రయాగ్ రాజ్లో జరిగిన మహా కుంభమేళాను రాష్ట్ర అధికారులు బృందం సందర్శించి ఓ నివేదికను రూపొందించింది. దాని ఆధారంగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లు చేయనున్నట్లు సమాచారం. 2015 పుష్కరాల్లో 4.5 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించగా ఈ ఏడాది ఆ సంఖ్య 10 కోట్లకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు.

## మెదక్ ఎంపీగా బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది పూర్తయ్యింది.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26**

ఈ ఏడాది కాలంలో సుమారు రూ.600 కోట్లకు పైగా కేంద్ర నిధులతో మెదక్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది.సంగారెడ్డి జిల్లా కి జవహర్ నవోదయ పాఠశాల, మియాపూర్ టు సంగారెడ్డి జాతీయ రహదారి (6Lane) మంజూరు, bhel చౌరస్తా బ్రిడ్జి, చిరకాల స్వప్నం చేగుంట రైల్వే బ్రిడ్జి, ఈదులనాగులపల్లి ఆర్ ఓ బి, ఓ ఆర్ ఆర్ టు మెదక్ 765D మెయింటెనెన్సు, నూతన పోస్ట్ ఆఫీస్ బ్రాంచీలు తోపాటు అనేక అభివృద్ధి పనులకు ముందడుగు పడింది. మెతుకు సీమ మెదక్ ప్రజల ఆశీస్సులతో, అండదండలతో, ఆదరాభిమానాలతో ఈ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా, శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిస్తున్నాను..! సదా మీ సేవలో, మాధవనేని రఘునందన్ రావు

## అఖండ గోదావరి ప్రాజెక్ట్ శంకుస్థాపన సైన్స్ కేంద్రం ప్రారంభంఫారెస్ట్ అకాడమీ భూమి పూజ



**రాజమండ్రి నివాస్ న్యూస్ జూన్ 26**

కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ . ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, ఎం.వెంకటరాజు తదితరులు స్వాగతం పలికారు.

## డిఎస్సీకి 91.17శాతం హాజరు

అమరావతి :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డిఎస్సి పరీక్ష 17వ రోజు 91.17శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. టిజిటి(లాంగ్వేజ్), ఇంగ్లీష్, టిజిటి(నాన్ లాంగ్వేజ్, ఫిజికల్ సైన్స్ పరీక్షలకు 17,383 మంది అభ్యర్థులను కేటాయించామని మెగా డిఎస్సి కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 78 పరీక్ష కేంద్రాల్లో ఉదయం జరిగిన టిజిటి ఇంగ్లీష్ పరీక్షకు 13,062 మంది కేటాయించగా 12099(92.63శాతం)మంది హాజరయ్యారని తెలిపారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగవ్యతిరేక లో పాల్గొన్న సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ జూన్ 26**

గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని, తంగేడు మైదానం వద్ద ర్యాలీని జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ర్యాలీ డి ఎల్ ఆర్ గార్డెన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్ పి షబరిష్, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు ఎస్ పి సదానందం, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సంబంధిత అధికారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు అవినీతి పరుడిని మళ్లీ విధుల్లో చేర్చుకోవడం న్యాయమేనా? సుప్రీంకోర్టు సూటి ప్రశ్న

**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26**

అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయిన ప్రభుత్వ అధికారిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవడాన్ని సుప్రీం కోర్టు తప్పుపట్టింది. అవినీతి కేసులో దోషిగా తేలిన ప్రభుత్వ ఉద్యోగులు నిర్దోషిగా నిరూపితమయ్యే వరకూ తిరిగి సర్వీసులోకి అనుమతించరాదని గురువారం ఇచ్చిన ఓ తీర్పులో పేర్కొంది. ఇలాంటి వారిని మళ్లీ డ్యూటీలోకి చేర్చుకుంటే ప్రజల విశ్వాసం దెబ్బ తింటుందని జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ప్రసన్న బి.వరలేలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.. లంచం కేసులో దోషిగా తేలిన రైల్వే ఇన్‌స్పెక్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది..!



## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బోనాల పండుగ






**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26**

గోల్కొండ కోట ప్రాంగణంలో జగదాంబిక అమ్మవారికి బోనం సమర్పణతో ఉత్సవాలు వేడుకలుగా ప్రారంభమయ్యాయి.ఘోషలతో,డప్పుల సందడితో, భక్తి రసంతో మేళవించి, తెలంగాణ పూలపటాలా మారిపోయింది గోల్కొండ

## సి బి ఎస్ ఈ సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షలు ఇకపై ఏడాదిలో రెండుసార్లు

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26**

ఢిల్లీ, జూన్ 25 సెంట్రల్ బోర్డు ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (సీబీఎసఈ) పదో తరగతి పరీక్షల విషయంలో సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఈ పరీక్షలను ఇకపై ఏడాదిలో రెండుసార్లు నిర్వహించాలని నిర్ణయించింది తొలి దశ పరీక్షలను ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. ఈ ఫేజ్‌లో పరీక్షలకు విద్యార్థులంతా తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుంది. ఇక రెండో దశ పరీక్షలను మే నెలలో నిర్వహిస్తారు.వీటిని ఐచ్ఛికంగా పేర్కొన్నారు. విద్యార్థులు మొదటి దశలో సాధించిన మార్కులను మెరుగుపరచుకోవాలనుకుంటే రెండో ఫేజ్ పరీక్షలు రాసుకోవచ్చు. 2026నుంచి ఈ విధానం అమల్లోకి రానుంది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకుగాను జాతీయ విద్యా విధానం



(ఎన్ఈపీ)మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా, మొదటి దశ పరీక్షల ఫలితాలు ఏప్రిల్‌లో, రెండో దశ ఫలితాలను జూన్‌లో విడుదల చేస్తామని సీబీఎసఈ పరీక్షల కంట్రోలర్ సన్యమ్ తెలిపారు.

## కల్తీ నెయ్యి నిందితుల బెయిల్ పిటీషన్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి : టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారనే కేసులో నిందితులుగా ఉన్న బోలేబాబా డెయిరీ డైరెక్టర్లు పోమిల్ జైన్, విపిన్ జైన్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. గురువారం ఇరువైపుల వాదనలు పూర్తి కావడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం నిందితులు ఇద్దరు పోమిల్ జైన్(ఏ3), విపిన్ జైన్(ఏ4) జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. బెయిల్ కోరుతూ వాళ్లు దాఖలు చేసిన పిటిషన్లను



కొట్టేయాలని సీబీఐ న్యాయవాది సురేష్ కుమార్ వాదించారు. సాక్షులను బెదిరించిన ఆధారాలను కోర్టుకు అందజేశారు. అయితే నిందితులు ఇద్దరూ ఫిబ్రవరి నుంచి జైల్లో ఉన్నారని సీనియర్ అడ్వొకేట్ ఎస్.శ్రీరామ్ ప్రతివాదన చేశారు.







# మాజీ మంత్రి హరీశ్ రావ్ కి పటాన్ చెరు రైతుల తరపున కృతజ్ఞతలు -గడీల శ్రీకాంత్ గౌడ్



పటాన్ చెరు: జూన్ 26 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

రైతు భరోసా నిధులను పటాన్ చెరు రైతులకు ఇవ్వనందున పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో పటాన్ చెరు బీఆర్.ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వాన్ని హెచ్చరించిన హరీశ్ రావ్ హెచ్చరికతో ప్రభుత్వం దిగి వచ్చి పటాన్ చెరు రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమచేసింది. ఈ సందర్భంగా హరీశ్ రావ్ ని ఆయన నివాసంలో కలిసి పటాన్ చెరు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసి గడీల శ్రీకాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్,ముత్తంగి గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ,బిఆర్.ఎస్ నాయకులు కర్నోళ్ళ రవి,సురేష్,నాని,జోగు ధన్ రాజ్,షకీల్,సల్మాన్,దుర్గా సాయి,వసీం,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో రావడం అత్యంత అవసరం

## శంకర్రోళ్ల రవికుమార్ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాజీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ అమృత్ కాల్ మరియు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ సుపరిపాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం చిట్యాల గ్రామం లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి , ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ , సినియర్ నాయకులు కొండయ్య అన్న శంకరోల రవికుమార్ , లక్ష్మణ్ పార్టీ సినియర్ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఐ అండ్ పి ఆర్ కమిషనర్ ప్రియాంకను కలిసిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్...



హైదరాబాద్ జూన్,26 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఈరోజు హైదరాబాదులో ఐ అండ్ పి ఆర్ కమిషనర్ ప్రియాంకను వారి కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకట్ నాయక్ మర్యాదపూర్వకంగా కమిషనర్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భానోత్ భాస్కర్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ లక్ష్మన్ నాయక్, లావుడియా రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు....


# ఇవాళ్టి నుంచి ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పణ.



విజయవాడ నివాస్ న్యూస్ జూన్ 26

తొలి సారెను ఉద్యోగులతో కలిసి సమర్పించనున్న ఈవో. జులై 24 వరకు ఆషాఢసారె సమర్పణ మహోత్సవాలు. ఏపీ వ్యాప్తంగా ప్రధాన దేవాలయాలు, ధార్మిక సంఘాల నుంచి సారె. ఇవాళ్టి నుంచి వారాహి అమ్మవారికి పంచ వారాహి మంత్రాలతో హెూమాలు. ఇంద్రకీలాద్రిలో పంచ వారాహి మంత్రాలతో యాగశాలలో హెూమాలు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను విడుదల చేయాలి డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో



ఐ టి డి ఎ పిఓ కి వినతిపత్రం హనుమకొండ జిల్లా జూన్, 26 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ : పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విడుదల చేయాలని ఐటిడిఎపిఓకి డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెమోరియటం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గిరిజన శాఖలో 2022- 23 విద్యా సంవత్సరం గాను రూపాయలు 1.25 కోట్లు 2023 -24 విద్యా సంవత్సరంకుగాను 1.50 కోట్లు ఎస్సీ శాఖలో 2022- 23 సంవత్సరంలో 80 లక్షలు 23 24 సంవత్సరంలో 60 లక్షల పెండింగ్ బిల్లులు ఉన్నాయి ఆ పెండింగ్ బిల్లులు రాకపోవడంతో ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రైవేటు యజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని అట్టి బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల పిల్లలకు ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని ఒకవైపు చెప్పుకుంటూ మరోవైపు నిరాశకు గురి చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని తక్షణమే ఈ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ కళ్యాణి వంశీ శ్రీనివాస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# జూరాల ప్రాజెక్టు ను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పరిశీలించారు.

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




నివాస్ న్యూస్ ప్రతినిధి .జూరాల వద్ద మరమత్తులు అవసరమని.. వృధాగా నీరు వెళ్తున్నాయని రైతులు చెప్పిన వెంటనే క్షేత్ర స్థాయిలో పర్యటించాం మహబూబ్ నగర్ జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా..పది ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో కెసిఆర్ గారు రిజర్వాయర్లు నింపుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసే వారు. ప్రజాప్రతినిధులం అందరము దగ్గర ఉంది రిజర్వాయర్లు నింపేవాళ్ళం. ప్రతి ఏడాది వర్షాకాలం కంటే ముందు ప్రాజెక్టు ల వద్ద అవసరం ఐన మరమ్మతులు చేసేవాళ్ళం.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇలాంటి ప్రణాళిక కనిపించలేదు. పై నుంచి వచ్చిన వరద నీరు జూరాల నుంచి వృధాగా పోతున్నాయి. జూరాల గేట్స్ మరమ్మతులు చేయాల్సి ఉంది...గేట్స్ అత్యవసరం గా మూసివేసే క్రేన్ కూడా పని చేయడం లేదు.. సంగం బాండ వద్ద 4 గేట్స్ రిపేర్ లో ఉన్న మరమ్మతులు చేయలేదు.. భూత్ పూర్ రిజర్వాయరు వద్ద గేట్స్ రిపేర్ చేయలేదు. భీమా 1, 2 , లెఫ్ట్ కెనాల్, నెట్టం పాడు నింపుతారని అనుకుంటే నింపలేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి ఐంది.. కరెంటు బిల్ కట్టక మోటార్లు ఆన్ చేయడం లేదు. కనీసం అక్కడ నీటి నిలువ చేసిన భూగర్భ జలాలు పెరుగుతాయి. వెంటనే ప్రాజెక్టులను మరమ్మతులు చేసి నీళ్లను నిలువ చేయాలి. అవకాశం ఉన్న చోట రిజర్వాయర్లను నింపాలి. ముఖ్యమంత్రి సొంత జిల్లా ఇది.. వెంటనే సమీక్షా చేసి బాద్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రాజెక్టు ల వద్ద నీళ్లు నింపాలి. రెసర్వేయర్లను నింపాలి. నీటిని వృధాగా కిందికి పంపిస్తామంటే కుదరదు. ప్రభుత్వం ఇదే విధంగా నిర్లక్ష్యం వహిస్తే ప్రత్యేక్ష పోరాటం తప్పదు.

# మెదక్ ఎంపీగా బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది పూర్తయ్యింది.



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26

ఈ ఏడాది కాలంలో సుమారు రూ.600 కోట్లకు పైగా కేంద్ర నిధులతో మెదక్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది.సంగారెడ్డి జిల్లా కి జవహర్ నవోదయ పాఠశాల, మియాపూర్ టు సంగారెడ్డి జాతీయ రహదారి (6Lane) మంజూరు, bhel చౌరస్తా బ్రిడ్జి, చిరకాల స్వప్నం చేగుంట రైల్వే బ్రిడ్జి, ఈదులనాగులపల్లి ఆర్ ఓ బి, ఓ ఆర్ ఆర్ టు మెదక్ 765D మెయింటెనెన్సు, నూతన పోస్ట్ ఆఫీస్ బ్రాంచీలు తోపాటు అనేక అభివృద్ధి పనులకు ముందడుగు పడింది. మెతుకు సీమ మెదక్ ప్రజల ఆశీస్సులతో, అండదండలతో, ఆదరాభిమానాలతో ఈ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా, శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిస్తున్నాను..! సదా మీ సేవలో, మాధవనేని రఘునందన్ రావు

# ఉద్యోగ అవకాశాలకు డీట్ లో అర్హులైన యువత నమోదు చేసుకోవాలి.జిల్లా కలెక్టర్

మేడ్చల్ మల్కాజ్గిరి జూన్, 26నివాస్ న్యూస్ ప్రతినిధి:- నైపుణ్య వంతులైన నిరక్షరాస్యుల నుండి ఎం.పి ఐ ఎల్, పి హెచ్. డి వరకు విద్యార్హత గల నిరుద్యోగ యువతి, యువకులు ప్రయివేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందుటకు డీట్ - డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ లో క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి ఆర్థిక పరంగా ఎదుగుదలకు దోహపడాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛ్సేంచ్ ను రూపొందించిందని అన్నారు. నైపుణ్య వంతులైన నిరక్షరాస్యుల నుండి ఎం. పి ఐ ఎల్, పి హెచ్. డి వరకు విద్యార్హత గల నిరుద్యోగ యువతి, యువకులు ప్రయివేట్ రంగంలో పనిచేయడానిక ఆసక్తి ఉన్న దివ్యాంగులతో సహా అన్ని సామాజిక వర్గాల యువత డీట్ (డి ఈ ఈ టి) ఎంప్లాయిమెంట్ ఎక్ఛ్సేంచ్ నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. తద్వారా నిరుద్యోగులకు అర్హత మేరకు ఉద్యోగాలను సులభంగా పొందేందుకు సహాయపడుతుందన్నారు. అన్నిరంగాల్లో కలిపి సుమారు 8 వేల 443 లు పైనే ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో ఫుల్‌టైమ్, పార్ట్ టైమ్, వర్క్ ఫ్రమ్ హెూమ్ ఉద్యోగాలు కూడా పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి, అర్హతగల వ్యక్తులు డి ఈ ఈ టి క్యూ ఆర్ కోడ్ యాప్‌లో స్కాన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని అర్హతగల యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా పరిశ్రమ శాఖ అధికారులను, డాబాల్యూ.డీట్. తెలంగాణ.గొవ్.ఇన్ లేదా




9281423575, 9281423576, 9281423577, 9281423578, 9281423579 నెంబర్లను సంప్రదించగలరని కలెక్టర్ తెలిపారు.........

# పెండింగ్‌లో ఉన్న సర్టిఫికెట్ల ను సత్వరమే జారీ చేయాలి. అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్, 26 నివాస్ న్యూస్ ప్రతినిధి:-వివిధ రకాల సర్టిఫికెట్ల జారీకై చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెను వెంటనే జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారును ఆదేశించారు. గురువారం కుత్బుల్లాపూర్ మండలలో పర్యటించి, మండల తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మింకగా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం మీ- సేవా ద్వారా చేసుకున్న పెండింగ్ దరఖాస్తులను, రెవెన్యూ రికార్డులను, రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరాత్ర సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తును ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేవా అని పరిశీలించి, నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల ఇచ్చే ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే మండలంలోని గాజులరామారంలోని సర్వేనెం: 307 , 342 గల ప్రభుత్వ భూములు, అందుకు సంబందించిన మ్యాపులను అదనపుకలెక్టర్ పరిశీలించారు. భూమిహద్దులు, భూమి యొక్క పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమనకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఆర్‌డి ఓ శ్యామ్‌ప్రసాద్, ఇంచార్జీ తహాశీల్దార్ స్వామి, రెవెన్యూ సిబ్బంది ,త దితరులు పాల్గొన్నారు.......

# సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ ఎన్నిక...





హైదరాబాద్ జూన్, 26నివాస్ న్యూస్ ప్రతినిధి:- హైదరాబాద్ లో ఈరోజు సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ ప్రకటించిన వివిధ కమిటీలలో మన హనుమకొండ జిల్లా నుంచి రాష్ట్ర ఉద్యోగ సేన ఉపాధ్యక్షులుగా డాక్టర్ బి వీరు నాయక్ అసోసియేట్ ప్రొఫెసర్ నియమించడం అయినది మరియు రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా ఆంగోత్ సుధాకర్ నాయక్ నియమించడం అయినది అదేవిధంగా రాష్ట్రస్థాయి సేవాలాల్ యువసేన ఉపాధ్యక్షులుగా మూడ్ వీరన్న నాయక్ పీహెచ్డీ రిజిస్టర్ స్కాలర్ ఎస్సార్ యూనివర్సిటీ మరియు నునావత్ శంకర్ నాయక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సేవాలాల్ సేన రాష్ట్ర ఉద్యోగ సేనకు ఉపాధ్యక్షులుగా నియమించడమైనది ఈ నియామకాలను సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న నాయక్ మరియు రాష్ట్ర కమిటీ మోతిలాల్ నాయక్ అధికారికంగా ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నియామక పత్రాలు అధికారికంగా వెల్లడించడం జరిగింది

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు భూక్య సిద్దు నాయక్ రాజు నాయక్ కరెంట్ తిరుపతి నాయక్ బానోతు అనిల్ నాయక్ బానోతు అనిల్ నాయక్ సేవాలాల్ సేన అభిమానులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.....

# నారు దశ నుంచే జాగ్రత్తలు పాటిస్తే, అధిక దిగుబడి సాధించవచ్చు : వ్యవసాయ అధికారి

నివాస్ న్యూస్ ప్రతినిధి


ఉండ్రాజవరం : రైతులు కేవలం వరి విత్తనం రకం పైనే కాకుండా, నారు దశ నుంచి జాగ్రతలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి బి రాజారావు రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయం అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతుల కోసం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం మండలంలోని పాలంగి లో రైతుల వ్యవసాయ భూముల వద్ద, గ్రామ సర్పంచ్ బొక్కా శ్రీనివాస్ అధ్యక్షతన



నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పసితనంలోనే పాడేనేక్కుతున్న పవిత్ర ప్రేమ మహిమ


## బి ఆర్ఎస్ ఉద్యమకారుడు రామలింగం



నివాస్ న్యూస్ ప్రతినిధి.పసి వయస్సులో అల్లారు ముద్దుగా పెంచుకొని అణువణువు నిలువెల్లా నీ రూపాన్ని కాపాడుతూ నీపై ప్రేమను ఎదజల్లుతూ నిత్యం నువ్వే మా ఇంటి దేవతవని పూజిస్తూ ప్రతి ఇంట్లో ఒక ఆడపిల్ల ఉండాలన్న ఆలోచనతో అద్భుతమైన జీవితాన్ని నీకు ఇస్తే నువ్వు చేస్తున్న ఈ అఘోరమైన పనేమిటి చెప్పమ్మా ఓ నా మానస పుత్రిక జ్ఞాన సమూహం కోసం విజ్ఞానవంతమైన ఆలోచనలతో అద్భుతమైన జీవితాన్ని నీకు ఇస్తే నువ్వు చేస్తున్న ఈ దురాగతమైన పనులు ఎంత ఘోరము చూడు ఫేస్ తెలవని ఫేస్ బుక్ లో ఇన్స్టగ్రామ్ లో రీల్స్ తో ట్విట్టర్ లోని తెలివి తక్కువ విలువ లేని సమాజం లో ఉన్న వారి కోసం నిరంతరం కంటిమీద కునుకు లేకుండా చూస్తూ ఉండటం తప్పే కదా అని అమ్మ నాన్న వారిస్తే వారినే దూరం చేసుకునే అంత సాహసం చేయడం కరెక్టేనా ఒక్క సారి ఆలోచన చేయండి నీ ప్రేమ కోసం నిన్ను కన్న తల్లి తండ్రినీ దూరం చేసుకోవడం నీకు న్యాయమా చెప్పు ఆడపిల్లలు వెనకటి కాలంలో పెద్ద మనిషి అయితే చాలు ఎవ్వరికి తెలియనట్టు వాళ్ళ కుటుంబ సభ్యులు మాత్రమే కార్యక్రమాలు చేసుకునే వారు కానీ నేడు అది పూర్తిగా మర్చిపోయి లక్షలు లక్షలు పెట్టి డీజే బాక్స్ లు పెట్టి మరి అందరికి డబ్బకొట్టి చెబుతున్నాం ఇది మనకు అవసరమా యువత ఏమంటుంది ప్రతి ఒక్కరినీ కూడా గౌరవించాలని చెబితే వాళ్ళు చేస్తున్నది ఏమిటో తెలుసా టీచర్లనే లవ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు ఇదేనా వారికి నేర్పిన సంస్కృతి ఇంట్లో భయం లేదు పెద్దలు అంటే గౌరవం లేదు మర్యాద లేదు సమాజం లో జరుగుతున్న అనేక విషయాలు ఆలోచించే అవకాశం లేదు చెల్లి అనరు పిన్ని అనరు వాయి వరుసలు అస్సలే లేకుండా పోతున్నాయిప్రతి ఒక్కరూ ఆడపిల్లలు భారతీయ సంస్కృతి కోసం పాటు పడేలా వస్త్రలంకరణ ఉండాలి పారయ్ దేశాల దుస్తువులు బంద్ చేయాలి ఇంట్లో ఉండే తల్లి దండ్రులు పిల్లలపై ప్రేమ అనురాగాలు చూపించే సయమయం ఇవ్వాలి ముఖ్యంగా సెల్ ఫోన్ లు దూరం పెట్టే విధంగా వాళ్లకు పూర్వపు విషయాలు యుద్ధాలు యాగాలు ధర్మాలు కథల గురించి చెప్పే ప్రయత్నం చేయాలి

నిన్న మొన్న జరిగిన హత్యలకు ప్రధాన కారణం సోషల్ మీడియా అందులో ఉన్న ఆడవాళ్ళ రీల్స్ అదుపులో ఉంటే బాగుంటది

# మంచిర్యాల జిల్లాలోని కలెక్టర్ ఆఫీస్ లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి కి


By RPAD
RTI ACT, 2005
Rc.No.A208/183/2025

Office of the District Collector,
Mancherial Dt:19/06/2025

To
The Public Information Officer,
O/o Tahsildar,
Mandamarri.

Sub:- RTI Act, 2005 - Request to provide certain information -Transferring the petition u/s 6(3) of RTI Act,2005-For taking necessary action - Reg.

Ref:- A/o Sri.D.Sharat Chandra, R/o.KB Asifabad District, Dated.09.06.2025 (received on 12.06.2025).

&&&

I invite your attention to the reference cited, Sri.D.Sharat Chandra, R/o.KB Asifabad District has filed an application under section 6 (1) of the RTI Act, 2005 with requesting to furnish the certain information /documents. A Copy of original application is enclosed herewith.

In this regard, it is to inform that, the contents of the petition related to your office. Hence the petition received in this case is hereby transferred u/s 6(3) of RTI Act, 2005 to you with a request to furnish the information/material as desired therein directly to the applicant and intimation to this office along with the acknowledgment of the applicant.

Encl: (As Above)

Administrative Officer &
Asst. Public Information Officer,
(Under RTI Act, 2005),
Collectorate, Mancherial.

Copy to Sri.D.Sharat Chandra, S/o Eshwar, R/o.H.No.2/27 Thatinagar(V), Koutala(M), Dist:KB Asifabad - 504299, Cell No.6301453079, with a request to approach the PIO, O/o Tahsildar, Mandamarri for further information. It is also informed that, an appeal shall lie before the RDO, Mancherial i.e the 1st Appellate Authority in this case if required.


igned by Pinna Rajeshwer
ate: 19-06-2025 19:15:41
eason: Approved

2025 06 26 11:05

మందమర్రి నివాస్ న్యూస్ జూన్ 26 నెను మందమర్రి రెవెన్యూ ఆఫీసుకు సంబంధించిన కొన్ని అంశాల మీద ఆర్టిఐ దరఖాస్తు పెట్టినాను పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి స్పందించి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ (6) (3) కింద నా దరఖాస్తు కాపీని మందమర్రి మండలంలోని తాసిల్దార్ కి నా ఆర్టిఐ లెటర్ని పంపినారు నేను కొన్ని అంశాల మీద ఆ ఆఫీసులో ఎన్నిసార్లు ఆర్టిఐ దరఖాస్తులు పెట్టిన కూడా సంబంధిత అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు ఈసారి మాత్రం తప్పుడు సమాచారం నాకు ఇస్తే ఆ సంబంధిత అధికారులపై (పీఎస్) నుండి కేసు పెట్టడం మొదలు పెడితే హైదరాబాద్ తెలంగాణ పోలీస్

# మహబూబాబాద్ జిల్లాల్లో విషాదం...!

## భార్య 9 నెలల గర్భిణి.. భర్త విద్యుత్ షాక్ తో మృతి



మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 26 మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో బుధవారం రాత్రి కరెంట్ షాక్ తో జూనియర్ లైన్ మెన్ ప్రవీణ్ మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన స్వస్థలం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం మోదుకుంట. కాగా ప్రవీణ్ అనాథ అయిన సౌమ్యను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొత్తగూడ గాంధీ నగర్ లోనివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఆమె9 నెలలగర్భిణిగురువారం ఉదయం ఆమేకు విషయం తెలిపారు. దీంతో ఆమె తనకు దిక్కెవ్వరు అంటూ కన్నీరుమున్నీరుగా విలపించడం కలచివేసింది.

# రైలు పట్టాలపై కారు నడిపిన యువతీ




హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 26

రంగారెడ్డి జిల్లా నాగుల పల్లి నుండి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నడుపుతూ యువతీ హల్ చల నాగులపల్లిలో స్థానికులు గమనించి కారును అడ్డుకున్నప్పటికీ పట్టాలపై వేగంగా కారు నడుపుతూ హల్చల్ చేసిన యువతీ గమనించిన రైలు పైలట్ ట్రైన్ ను నిలిపివేశాడు పట్టాలపై మార్గమధ్యంలో ఆగిపోయిన పలు రైళ్లులి గంటల తరబడి రైళ్ల రాకపోకలకు అంతరాయంసమాచారం అందుకున్న శంకరపల్లి పోలీసులు యువతిని అదుపులోకి తీసుకున్నారు మరింత సమాచారం తెలియాల్సివుంది

# టీటీడీ దేవస్థానం పేరుతో నకిలీ యాప్ చేయడం నేరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



తిరుమల నివాస్ న్యూస్ జూన్ 26 డాలర్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు అందింది ఈ విషయాన్ని టీటీడీ చాలా సీరియస్ గా తీసుకుంటుంది దీనిపై కేసు రిజిస్టర్ చేసి చర్యలు తీసుకుంటున్నాం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

# డ్రగ్ దుర్వినియోగ అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం పాల్గొన్న సీఎం రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26

డ్రగ్స్ దుర్వినియోగం, అక్రమ రవాణాపై అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం 2025 సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, హీరోలు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ


# నేటి నుంచి ఆషాఢ బోనాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26

ఆషాఢమాసం బోనాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో జరిగే తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమవుతుంది. తొలుత లంగర్ హౌస్ చౌరస్తాలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం అక్కడి నుంచి పోతరాజుల ఊరేగింపులు, నృత్యాలతో తొట్టెల ఊరేగింపు ఉంటుంది. కాగా అమ్మవారికి మొత్తం 9 వారాల పాటు పూజలు నిర్వహించనున్నారు.

# రౌడీషీటర్ దారుణహత్య



హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 26

హనుమకొండ వడ్డేపల్లిలో రౌడీషీటర్ సాదిక్ ను నిన్న రాత్రి ఇంటి నుంచి బయటకు పిలిచి బండరాళ్లతో అతి కిరాతకంగా కొట్టి చంపిన గుర్తుతెలియని వ్యక్తులుఘటనాస్థలానికి చేరుకొని విచారణ చేపట్టిన సుబేదారి పోలీసులు

# గురువారం 26నుండి ఆషాఢమాసం ప్రారంభం , ఆషాఢమాసం విశిష్టత

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26




ఆషాఢమాసాన్ని శూన్యమాసం అన్నారు. అందువల్ల వివాహాది శుభకార్యాలు చేయరు. కానీ ఈ మాసంలో అనేక పర్వదినాలు ఉన్నాయి. ఆషాఢ శుద్ధ ఏకాదశి విష్ణు ఆరాధనకు అత్యంత ముఖ్యమైన తిథి. దీనికి తొలి ఏకాదశి అని పేరు. ఇక్కడి నుంచి ఇక ప్రతి వారానికి , ప్రతి 15 రోజులకొకసారైనా ఏదో ఒక పండుగ , వ్రతం , పూజ ఉంటుంది. తొలి ఏకాదశి నుంచి చాతుర్మాస్య వ్రతం ప్రారంభిస్తారు. దక్షిణాయనం ప్రారంభమయ్యేది ఈ మాసంలోనే. ఆషాడమాసంలో అందరు గోరింటాకు తప్పక పెట్టుకోవాలని ఆయుర్వేద శాస్త్రజ్ఞులు చెప్తారు. ఆషాఢ పూర్ణిమే గురు పూర్ణిమ. వ్యక్తికి జ్ఞానజ్యోతిని చూపినవాడు గురువైతే , లోకానికి జ్ఞానరాశిని అందించిన మహానుభావుడు వేదవ్యాసుడు. గురు పూర్ణిమ రోజున వేదవ్యాస మహర్షిని తమ గురువులలో చూసి వారిని ఆరాధిస్తారు. తెలంగాణలో గ్రామదేవతలకు ప్రతి ఇంటి నుంచి వైభవంగా నివేదన(బోనం) తీసుకెళ్ళి అర్పించి బోనాలు మొదలయ్యేది ఆషాఢంలోనే. సమస్త జగత్తుకు పరిపాలకుడైన పూరి జగన్నాధుడి రథ యాత్ర జరిగేది కూడా ఈ మాసంలోనే. అమ్మలుగన్న అమ్మ , ముగ్గురమ్మ మూలపుటమ్మ జగజ్జననీ సకల జీవులకు ఆహారం అందించిన శాకంబరీ దేవిగా దేశమంతటా దర్శనమిచ్చేది ఆషాఢంలోనే. ఈ మాసంలో శాకంబరీ నవరాత్రులు కూడా చేస్తారు. వైఖానస సంహిత ప్రకారం ఈ మాసంలో సప్తమాతృకలు , మహిషాసుర మర్దిని , దుర్గా దేవిని , భైరవ , వరహా , నారసింహుల యొక్క ఆరాధన తప్పక చేయాలి. కొత్తగా పెళ్ళైన వధువును పుట్టింటికి తీసుకువెళ్ళేది ఆషాఢ మాసంలోనే. ఆషాఢమాసంలో కొత్తగా పెళ్ళైన దంపతులను దూరంగా ఉంచుతారు. అమ్మాయిని పుట్టింటికి తీసుకువెళతారు. ఆషాఢమాసంలో స్త్రీ నెలతప్పితే , 9 నెలల తరువాత అంటే వేసవి కాలంలో(మార్చి నుంచి మే మధ్య కాలంలో) ప్రసవం జరుగుతుంది. సాధారణంగానే మన దేశంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. వేసవిలో మరింత విజృంభిస్తాయి. అప్పుడే పుట్టిన శిశువుకు ఈ వేడివాతావరణం బాగా ఇబ్బంది కలిగిస్తుంది. శిశువు ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తుంది. తల్లి ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఇది తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదు. అందుకే ఆషాఢమాసంలో కొత్త దంపతులను దూరంగా ఉంచుతారు. మాతశిశు సంక్షేమమే దేశ సంక్షేమానికి తొలి మెట్టు అన్నది మన పూర్వీకులు ఆలోచన. అందుకే ఈ సంప్రదాయం. ఆషాఢమాసంలో తొలకరి మొదలై వర్షాలు పడతాయి. ఇంట్లో అందరు వ్యవసాయ పనుల మీద పొలానికి వెళ్ళినా , కొత్తగా పెళ్ళైన జంట కలిసి గడపటానికి ఇష్టపడతారు. వ్యవసాయ కుటుంబాల్లో అందరు కలిసి పని చేయకపోతే , చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది. అందుకే కొత్త కోడలిని పుట్టింటికి పంపేస్తారు. కొత్త అల్లుడు అత్తవారింటి గడప తొక్కకూడదన్న సంప్రదాయం కూడా ఇందుకే వచ్చింది. శూన్యమాసం అంటే భయాలను కలిగించేందుకు వచ్చింది కాదు , శాస్త్రీయ కారణాల వల్ల ఆషాడాన్ని శూన్యమాసంగా నిర్ణయించారు పెద్దలు.

# కట్నం వేధింపులు ఒకేరోజు ఇద్దరు స్నేహితురాళ్ల మృతి

కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 26




కట్నం వేధింపులు.. ఒకేరోజు ఇద్దరు స్నేహితురాళ్ల మృతి

తెలంగాణ : అదనపు కట్నం వేధింపులు ఇద్దరు వివాహితల ప్రాణాలు తీసింది. కరీంనగర్(D) తిమ్మాపూర్(M) ఇందిరా నగర్కు చెందిన రొడ్డ మమత (24), పెద్దపల్లి(D) ఎన్టీపీసీ ప్రగతి నగర్కు చెందిన అనూష(27) స్నేహితులు కాగా ఇందిరానగర్లోని ఓ డెయిరీలో పని చేస్తున్నారు. మమతకు రాజమల్లుతో, అనూషకు రమేశ్తో వివాహం అయింది. వీరి భర్తలలు వివాహేతర సంబంధం పెట్టుకోవడం, అదనపు కట్నం కోసం వేధించడంతో ఒకే రోజు ఈ నెల 23న వేర్వేరు చోట్ల పురుగు మందు తాగి చికిత్స పొందుతూ బుధవారం ఇద్దరూ మృతి చెందారు.

# రోడ్డు ప్రమాదంలో ఆలమూరు ఎస్ఐ మృతి

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 26




విషాదకరమైన వార్త అంబేద్కర్ కానసీమ జిల్లా ఆలమూరు ఎస్సై ఎం. అశోక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గంజాయి కేసుకు సంబంధించి నిందితుల కోసం కానిస్టేబుల్స్ తో కలిసి కారులో హైదరాబాద్ వెళ్తుండగా కోదాడ వద్ద గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఎస్ఐ అశోక్ తో పాటుగా, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ అక్కడికక్కడే మృతి చెందారు. తలకి బలమైన గాయాలు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# గెయిల్ పైప్‌లైన్ విస్ఫోటనానికి 11 ఏళ్లు

నివాస్ న్యూస్ ప్రతినిధి



మామిడికుదురు (అంబేద్కర్ కోనసీమ జిల్లా) చమురు, సహజవాయువు అన్వేషణ, పరిశోధన, ఉత్పత్తులకు ప్రధాన నిలయమైన రాజోలు దీవి ప్రాంతంలో ఎక్కడైనా పైపులైను చిన్న లీకేజీ సంఘటన జరిగినా నగరంలో 11 ఏళ్ల క్రితం జరిగిన పైపులైన్ విస్ఫోటాన్ని గుర్తించుకుంటూ ఈ ప్రాంత వాసులు ఆందోళన చెందుతుంటారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం నగరంలో 2014జూన్ 27న గెయిల్ ట్రంక్ పైప్‌లైన్ విస్ఫోటం జరిగి నేటికి 11 ఏళ్లు పూర్తవుతోంది. విస్ఫోటనంలో 22 మంది మృత్యువాతపడగా 18 మంది గాయాలపాలయ్యారు. ఈ ప్రాంతంలోని నివాస గృహాలన్నీ అగ్నికి ఆహుతి కాగా ఆ ఘోర సంఘటన పీడకలగా నేటికీ ఈ ప్రాంత వాసులు కలవరపెడుతోంది. ఈ ఘటనకు కారకులైన వారిపై చర్యలు కానరాలేదు. ఆ సమయంలో అప్పటి టిడిపి ప్రభుత్వం, నేతలు, గెయిల్ అధికారులు ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. రాజోలు దీవిలో మోరి, అడవి పాలెం, కేశనపల్లి క్షేత్రాల పరిధిలో ఎక్కడో ఒక చోట తరచూ లీకేజీలు సంభవిస్తూ ఉంటాయి. మొక్కుబడిగా మరమ్మతులు చేసి ఒఎన్జిసి, గెయిల్ సంస్థలు చేతులు దులుపుకుంటాయి. శాశ్వత పరిష్కారం మార్గం కానరావడం లేదని ఈ ప్రాంత వాసులు వాపోతున్నారు.

కానరాని దత్తత హామీ

నగరంలో గ్యాస్ ట్రంక్ పైప్ లైన్ విస్ఫోటము నేపథ్యంలో గెయిల్ అధికారులు నగరం గ్రామాన్ని దత్తత తీసుకుని మోడల్ విలేజ్‌గా సకల సౌకర్యాలు కల్పించి తీర్చిదిద్దుతామన్న హామీ 11 ఏళ్లయినా కార్యాచరణకు నోచుకోలేదు. గతంలో గ్రామాభివృద్ధి సంక్షేమ సంఘం నిరసన దీక్ష చేసిన నేపథ్యంలో 18 డిమాండ్లకుగాను 11 అంశాలకు పరిష్కారం చూపుతామని లిఖిత పూర్వక హామీ ఇచ్చినా ఇప్పటికీ నెరవేరలేదని ఉద్యమ నాయకుడు జాలెం సుబ్బారావు తదితరులు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలలో వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తామని, నగరంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల హాస్పటల్‌గా అభివృద్ధి చేస్తామని, ఇంటింటికి తాగునీరు, వంటగ్యాస్ ఉచితం గా సరఫరా చేస్తామని పదుల సంఖ్యలో ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని నగరం ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న రహదారుల విషయాన్ని విస్మరించారు.

# స్థానిక' పోరుకు లైన్‌క్లియర్

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఉత్తర్వులతో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో ఎట్టకేలకు స్పష్టత వచ్చింది. ఇప్పటికే పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయ్యి 17 నెలల సమయం గడిచినా తిరిగి ఎన్నికలు నిర్వ హించని నేపథ్యంలో ఎట్టి పరిస్థితు ల్లో సెప్టెంబర్ నెలలోగా ఎన్నికలు పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో రానున్న రెండు, మూడు నెలల కాలంలోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో, ఆశావహుల్లో సందడి మొదలైంది.



పల్లెల్లో పడకేసిన పాలన

గ్రామ పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరగ్గా.. గతేడాది ఫిబ్రవరి 2 నాటికి పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. సుమారు ఏడాదిన్నర కాలంగా సర్పంచ్‌లు లేక గ్రామాల్లో పాలన బోసిపోయింది. సకాలంలో ఎన్నికలు చేపట్టకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం నిలిచిపోయి.. గ్రామాల్లో పెద్దగా అభివృద్ధి పనులు చోటుచేసుకోలేదు. చాలావరకు గ్రామాల్లో అత్యవసర పనులు మాత్రమే చేపట్టారు. ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, డ్రెయినేజీ తదితర పనులు తప్పా మిగతా అభివృద్ధి పనులు, శాశ్వత సమస్యల పరిష్కారానికి చర్యలు కరువయ్యాయి. మేజర్ గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ సైతం అస్తవ్యస్తంగా తయారైంది. పాలకవర్గాలు లేకపోవడంతో వారి స్థానంలో నియమించిన ప్రత్యేకాధికారులు గ్రామాల్లో అడుగు పెట్టకపోవడంతో గ్రామాల్లో పరిపాలన మందగించింది. దీంతో పూర్తి భారం పంచాయతీ కార్యదర్శులపైనే పడటంతో వారు సైతం ఏమీ చేయలేక చేతులేత్తేస్తున్న పరిస్థితి తలెత్తుతోంది.

వీడని సందిగ్ధం

స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ లోగా నిర్వహించాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ముందుగా ఏ ఎన్నికలు నిర్వహిస్తారన్నది ఆసక్తిగా మారింది. ముందుగా పంచాయతీ ఎన్నికలా.. లేక ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు చేపడుతారా.. అన్నదానిపై చర్చ మొదలైంది. అలాగే బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ దీనిపై పార్లమెంట్ ఆమోదం తెలపాల్సి ఉంది. దీంతో బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యమవుతుందా.. లేక పాత పద్ధతిలోనే నిర్వహిస్తారా.. అన్న దానిపై కూడా సందిగ్ధం నెలకొంది. ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీల జనాభా ప్రాతిపదికన మాత్రమే ఓటర్ల జాబితా అందుబాటులో ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణన ద్వారా బీసీల జనాభా, ఓటర్ల డాటా కూడా అందుబాటులోకి వచ్చింది. ఒకవేళ బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆమోదం లభిస్తే అదనంగా బీసీ జనాభా డేటా బేస్‌ను అనుసంధానం చేయాల్సి ఉంటుంది. ఇందుకు మరింత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. సెప్టెంబర్ నెలలోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలఆలోపే ముగించేందుకు ప్రభుత్వం కసరత్తు ముందుగా పంచాయతీనా.. ప్రాదేశికమా అన్నదానిపై కొరవడిన స్పష్టత రాజకీయ పార్టీలు, ఆశావహుల్లో మొదలైన సందడి బీసీ రిజర్వేషన్ల అమలుపైనే ఉత్కంఠ 'స్థానిక' పోరుకు లైన్‌క్లియర్ 'స్థానిక' పోరుకు లైన్‌క్లియర్

# "ఒక అక్షరాన్ని ఖూనీ చేయాలనుకుంటున్నారా?"

## ములుగు జర్నలిస్టుపై కత్తిపోటు దాడి...!
## ప్రజాస్వామ్యాన్ని గాయపరిచే ఖతర్నాక్ కుట్ర!
## చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 26:

"పసివాడు మాట అన్నాడని పదవులు బండలు తిప్పే నీతి ఇదినా?"

"నిజం చెప్పిన నోరుకు కట్టేయాలనుకుంటే... అది స్వతంత్ర భారత్‌కు శ్మశాన ఘంటిక!"

ములుగు జిల్లా ు కలం పట్టిన విలేకరి ప్రాణాల మీద వాలిన కత్తి దేశంలో స్వేచ్ఛపై వేసిన బరువు. ఇది కేవలం జర్నలిస్టుపై దాడి కాదు... ప్రజాస్వామ్యపు మెదడు మీద బాంబు విసిరినంత ఘోరం!



ఘటన వెనుక అసలు కథ:

జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డి

ఇందిరమ్మ ఇండ్లలో చోటుచేసుకున్న భారీ అవినీతి – లబ్దిదారులకు న్యాయం జరగకపోవడం – అధికారుల చేతుల్లో జరిగిన అవకతవకలపై నిజాయితీగా కథనాన్ని వెలికితీశారు. కానీ ఆ నిజం కొందరికి మింగుడుపడలేదు.

వాస్తవాన్ని ఖండించలేక వ్యాసాన్ని వెనక్కి తీసేయలేక

కత్తుల భాషలో సమాధానం చెప్పాలనుకున్నారు.

దారుణంగా ఆయనపై దాడి చేశారు. కానీ ఆయన ధైర్యం, వేగంగా స్పందించిన తెలివితేటలు – ప్రాణాలను కాపాడాయి. కానీ దేశప్రజల మానసిక ఉలిక్కిపాటు మాత్రం ఆగలేదు.

"అక్షరం కరెన్సీ కాదు – అది కిరణం!"

ఈ దాడిపై తీవ్రంగా స్పందించిన ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్..!

?వాస్తవాన్ని రాసిన విలేకరిపై కత్తిపోటు వేయడం అంటే, ప్రజల గొంతును కోసినట్లే!

ఒక అక్షరం లక్షలాది మెదళ్లను చైతన్యపరిచే శక్తి.

దానిపై దాడి చేయాలనుకోవడం ు ప్రజాస్వామ్యాన్ని చీకట్లో నెట్టేయడమే.?

ఈ దాడికి ఎవరు బాధ్యత వహించాలి? మంత్రి? అధికారులు? ప్రభుత్వ మౌనమా..?

దీనికి నైతిక బాధ్యత తీసుకుని ు తక్షణమే ఎవరు రాజీనామా చేయాలి.

విలేకరులకు బహిరంగంగా క్షమాపణ ఎవరు చెప్పాలి.?

విలేకరుల ఆత్మ అభిమానాన్ని ఆత్మగౌరాన్ని ఎవరు కాపాడాలి..?

చుంచు కుమార్ హృదయాన్ని కలిచే ప్రశ్నలు

ఒక జర్నలిస్టు వాస్తవాన్ని రాసినందుకు అతనిపై హత్యాయత్నం చేస్తారా?

నిజం చెప్పే కలాన్ని ఎందుకు అణచాలని చూస్తున్నారు?

భవిష్యత్ విలేకరులకు ఇది హెచ్చరిక కావాలా?

జర్నలిస్టులు భయంతో మౌనంగా ఉంటేు ఎవరు ప్రజల సమస్యలు వెలికితీయాలి?

"జర్నలిస్టులు ఒక కుటుంబానికి చెందినవారు కాదు... ఒక సమాజానికి చిరునామా!"

"వారి కలం ఆగితే... ప్రజల న్యాయం ఆగుతుంది!

వేమన పలికినట్టు:

"నిజం చెప్పిన వాడిని హింసించవద్దురా – నీతినాశమే యింత!"

చుంచు లోతైన ఆలోచన:

"అణచదగిన ఆత్మల గీతం – అక్షరం! దాన్ని కాపాడే తత్వం సమాజా హితం కత్తులతో కాదు... కలంతో పోరాడే శక్తి!"

చుంచు కుమార్ డిమాండ్లు:

జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

దాడిలో పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలి

వాస్తవాలను రాసే పాత్రికేయులను "భారతీయ మేధావులు"గా గౌరవించాలి

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన నియమావళి రూపొందించాలి.

ఈ సంఘటనకు మౌనమే సమాధానం అయితే... ప్రజల నిశ్శబ్దతే అఖండ నిరసన అవుతుంది!

ఈ దాడిని ప్రజాధర్మ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.

ఈ అక్షరం ప్రజాస్వామ్యపు గుండె బీటుగా మారాలి.

ప్రతి విద్యార్థి, మేధావి, జర్నలిస్టు, సామాన్య పౌరుడు ు

ఈ దాడిని తమపై జరిగినట్లు భావించి స్పందించాలి.

"ఒక అక్షరం చనిపోతే దేశం తల వంచుతుంది!"

"ఒక జర్నలిస్టు రక్తస్నానం చేస్తే ప్రజల మనసు మరిగిపోవాలి!"

ఒక గళం ప్రజల గళంగా మారాలి:

"విలేకరి గొంతు నొక్కితే... ప్రజల న్యాయగళం మూతపడుతుంది.

ప్రభుత్వం స్పందించకపోతే... ప్రజలే ప్రశ్నిస్తారు!"

# "రోడ్డుపై లారీలు - ప్రజల ప్రాణాలపై బారీలు..!"

## వెయ్యిల లారీలు కూరుకుపోయిన రహదారి..!
## ట్రాఫిక్‌లో గర్భవతి - ప్రభుత్వ తలరాత ఇదేనా?
## వెయ్యిల లారీలు కూరుకుపోయిన రహదారి...
## ట్రాఫిక్‌లో గర్భవతి - ప్రభుత్వ తలరాత ఇదేనా?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26

చర్ల మండలం – కత్తిగూడెం: చర్ల నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారి ఇప్పుడు ప్రజలకు మార్గం కాదు – మృత్యుపాశంగా మారింది. గత నెల రోజులుగా ఈ మార్గంపై వెయ్యిలకు పైగా లారీలు నిలిపివేయబడి ఉండటంతో రహదారి పూర్తిగా బ్లాక్ అయింది. ఈ దారిలో భద్రాచలం వెళ్లే ఒక అంబులెన్స్ రెండు గంటలు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం, అందులో ఉన్న గర్భవతి ఆవేదనకు గురవడం స్థానికులను ఉద్విగ్న పరిచింద



బిజెపి లీగల్ సెల్ నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి

?రోడ్డుపై ఈ స్థితి చూస్తే ఇది ప్రజా రహదారా లేక రేసింగ్ కాంట్రాక్టర్ల ప్రైవేట్ ర్యాంపా అనిపిస్తోంది.

ఈ లారీలు ముగ్గురు మంత్రుల స్వాధీనమై ఉన్నట్లు సమాచారం. జిల్లా అధికారులు వీటికి పర్మిషన్ ఇచ్చారా?? అని ప్రశ్నించారు.

ప్రజలకు మార్గం లేదు – అధికారులకు స్పందన లేదు!

రోడ్డుపై లారీలు నిలిపేయడంతో ఘంటల తరబడి ట్రాఫిక్ జామ్

ద్విచక్ర వాహనాలు వెళ్లే మార్గం కూడా కనిపించకుండా బురదలో మునిగిపోయిన దృశ్యం

వర్షాల కారణంగా రోడ్లు మరింత అధ్వాన్న స్థితికి చేరినప్పటికీ, అధికారులు వీధిలో నిలబడి చూడడం తప్ప చర్యలు తీసుకోవడం లేదు

గురువారంరోజు మధ్యాహ్నం రెండు గంటల వరకూ ట్రాఫిక్ నిలిచిపోయినా %–% పోలీస్ అధికారులు సైతం స్పందించకపోవడం ప్రజాస్వామ్య పతనానికి నిదర్శనం

ప్రభుత్వ పనులు కేవలం శంకుస్థాపన వరకేనా?

తూర్పాక బ్రిడ్జ్ ఏడు నెలలుగా కూలిపోయి, శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం

ఏకన్నగూడెం దగ్గర ఆలు బాకా వాగు బ్రిడ్జ్ నాలుగు నెలలుగా కుంగిపోయి, ఇప్పటికీ మరమ్మతులు చేపట్టని ప్రభుత్వం

ఒకవైపు బ్రిడ్జిలు కూలిపోతుంటే, మరోవైపు పక్క రోడ్లపై మట్టి పోసి వేల లారీలు నడపడం దారుణం

జనాలు బతికే హక్కు కోసం – రోడ్డుపై పోరాటం తప్పదు!

న్యాయవాది పిట్టా శ్రీనివాస రెడ్డి హెచ్చరిక

ఇప్పుడు?? అధికారులు స్పందించకపోతే...

రోడ్ల మీద పడ్డ లారీలు తొలగించకపోతే.

రోడ్లు మేం నిర్మించాలనుకున్నవి కాదు మీరు చేయవలసినవి!

కానీ వాటిని ఊపిరి తీసేలా మార్చిన తీరుకు వ్యతిరేకంగా ప్రజలే రోడ్లెక్కుతారు?

ఈ సమస్యకు పరిష్కారం లభించకపోతే

టెంపరరీగా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక

బ్రిడ్జి పనులకు తక్షణ ఆదేశాలు

అధికారుల నిర్లక్ష్యంపై విచారణ – బాధ్యులపై చర్యలు

సంపూర్ణ విశ్లేషణను గమనిస్తే:

ఈ మార్గం కేవలం రవాణా రహదారి కాదు ు ఇది అవినీతి, నిర్లక్ష్యం, రాజకీయ స్నేహగీతాలపై నడుస్తున్న వాస్తవ గమనం.

జనాలు ఎన్నిసార్లు ఇబ్బందులు పడితే మరీ ప్రభుత్వం స్పందిస్తుంది?

గర్భిణి సురక్షితంగా ఆసుపత్రికి చేరాలన్న ఆశకు రెండు గంటల ట్రాఫిక్ మిగిలితే... అది పౌర హక్కులపై జరిగిన నేరమే!

అవసరమైతే ు చర్ల నుండి కత్తిగూడెం వరకు కాదు... గుండె లోతుల నుంచీ ప్రజల నినాదాలు వినిపిస్తాయి!

సీఎం రేవంత్ రెడ్డికి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వరావు, ఉప ముఖ్యమంత్రి,బట్టి విక్రమార్కకి . ఈ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని వానలు కురిసి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తాత్కాలిక సిమెంట్ రోడ్డు నిర్మించాలని వినతి పత్రాల, పంపినట్లు పిట్టా శ్రీనివాస్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది విజ్ఞప్తి చేశారు

# ఆదివాసీ యువ నేతలకు శిక్షణ పాఠాలు..!
# డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేత..!

సూర్యాపేట ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 26:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన మూడు రోజుల ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకుడు సపావత్ వినోద్ కుమార్‌కు శిక్షణా పాఠాల సర్టిఫికెట్‌ను తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జటావత్ రాంచందర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ు "మూడు రోజుల శిక్షణా తరగతుల ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం, ఆలోచనా ధోరణి, భారత రాజ్యాంగ పరిరక్షణలో పార్టీ పాత్ర, అలాగే ఆదివాసుల హక్కులపై ఉన్న చట్టాలను లోతుగా నేర్చుకున్నాం. ఈ అవగాహనతో పాఠశాల స్థాయిలోనూ, గ్రామ స్థాయిలోనూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాం. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే మా లక్ష్యం" అని చెప్పారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలని, రాహుల్ గాంధీని భావి భారత ప్రధాని గా చూడాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.



# వీడిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసు.

## 8 మంది నిందితులు అరెస్టు
## కారు, 2-ఎరుకలి కొడవల్లు,1 కత్తి, రూ 1,20,000 రూపాయల నగదు స్వాధీనం
## 10 మొబైల్ పోన్ లు, జీపీఎస్ ట్రాకర్ స్వాధీనం



జోగులాంబ గద్వాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 26

తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నవ వరుడు తేజేశ్వర్ హత్య కేసు ను జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు చేధించారు. తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమల్ రావు కలిసి తేజేశ్వర్ ను సుఫారీ గ్యాంగ్ తో మర్డర్ చేయించినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో 8మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# సూర్యాపేట నుండి నల్గొండ వెళ్లే ఆర్ టి సి బస్సులో ఘటన



సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ జూన్ 26

ఆధార్ కార్డు అప్డేట్ లేకుంటే ఫ్రీ బస్ టికెట్ ఇవ్వనని చిన్న పిల్ల తల్లి సహా ముగ్గురు మహిళలను హైవే మీద దించేసిన ఆర్టీసీ కండక్టర్‌సూర్యాపేట నుండి నల్లగొండ వెళ్ళే బస్సులో ఘటన

# సంప్రదాయిని శుద్ధ పూసనీఈ పెళ్ళి కూతురూ

## చేతిలో గ్లాస్మరో చేతిలో సిగరెట్‌తో పెళ్లికూతురు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26

పెళ్లి రోజు అనగానే అందరికీ కడుపులో సీతాకోక చిలుకలు పరుగెత్తిన ఫీలింగ్ వస్తుంది. అంత టెన్షన్ ఉంటుంది. కానీ ఓ పెళ్లికూతురు మాత్రం వివాహానికి కొద్దిసేపటి ముందు మందు, సిగరెట్‌తో చిందేసింది. స్నేహితులతో కలిసి పార్టీ మూడ్‌లో కనిపించిన ఆమె వీడియో వైరల్ అవుతోంది. ఒక చేతిలో గ్లాస్.. మరొక చేతిలో సిగరెట్‌తో దర్శనమిచ్చిన ఈ పెళ్లికూతురిని చూసి నెటిజన్లు ఆశ్చర్యంతో పాటు విమర్శలు కూడా చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో విస్తుపోయే దందా..

## డబ్బు కోసం ఆన్‌లైన్‌లో నగ్న వీడియోల విక్రయం.. జంట అరెస్ట్!

హైదరాబాద్ అంబర్‌పేటలో నగ్న వీడియోల దందా గుట్టురట్టు

ఆన్‌లైన్‌లో న్యూడ్ వీడియోలు స్ట్రీమింగ్ చేస్తూ విక్రయిస్తున్న జంట

డబ్బులు చెల్లించిన వారికి వీడియో లింకులు పంపుతున్న వైనం

టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడిలో పట్టుబడ్డ భార్యాభర్తలు

నిందితుల నుంచి కెమెరా, లైవ్ లింక్ పరికరాలు స్వాధీనం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 26

హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో దారుణమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఆన్‌లైన్ వేదికగా సొంత నగ్న వీడియోలను చిత్రీకరించి, వాటిని విక్రయిస్తున్న ఓ జంటను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. సమాజంలో నైతిక విలువలకు తూట్లు పొడుస్తూ సాగుతున్న ఈ అశ్లీల దందా స్థానికంగా కలకలం రేపింది.

వివరాల్లోకి వెళితే... అంబర్‌పేటకు చెందిన దంపతులు కొంతకాలంగా ఆన్‌లైన్‌లో తమ నగ్న వీడియోలను స్ట్రీమింగ్ చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. డబ్బులు చెల్లించిన వారికి ప్రత్యేకంగా స్ట్రీమింగ్ లింకులను, వీడియోలను పంపుతున్నారని టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్ధారించుకున్నారు. ఈ సమాచారం ఆధారంగా, గురువారం పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించి నిందితుల నివాసంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దందా కోసం ఉపయోగిస్తున్న కెమెరా, లైవ్ లింక్ పరికరాలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పోలీసులు ఘటనా స్థలం నుంచి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన దంపతులను పోలీసులు ప్రస్తుతం విచారిస్తున్నారు. ఈ దందా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా, ఎంతకాలంగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నారు అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసు వర్గాలు తెలిపాయి.

# ఇరాన్ పై అమెరికా దాడులు దుర్మార్గం

## యుద్ధం వద్దుప్రపంచ శాంతి కావాలి ఏలూరులో వామపక్షాల నిరసన




ఏలూరు జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఏలూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా యుద్ధోన్మాదం నశించాలి.. యుద్ధం వద్దు.. ప్రపంచ శాంతి కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి శ్రావణంపూడి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన సాంప్రదాయ విదేశాంగ విధానానికి ఇది విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇరాన్ పై దాడులతో ఆయిల్ సంక్షోభం వస్తుందని ఆందోళన చేశారు. దీనివలన మన దేశ ప్రజలపై భారాలు పడతాయని చెప్పారు. భారత్ కు ఇరాన్ ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతి కష్ట సమయంలోనూ భారత్ కు మద్దతు ఇస్తోందన్నారు. ఇరాన్ పై దాడి చేయడానికి అమెరికా కుంటిసాకులు చెబుతోందన్నారు. అమెరికా ఇంటెలిజెన్స్ సంస్థలు, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేస్తోందని తమ వద్ద నిర్దిష్ట ఆధారమేదీ లేదని అంగీకరించాయన్నారు. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసిందన్నారు. అయినప్పటికీ అమెరికా, ఇజ్రాయిల్ దాడులు చేయడం దుర్మార్గమన్నారు. అమెరికా ఇరాన్ పై దాడి చేయడం పశ్చిమ ఆసియాపై పెత్తనం చెలాయించేందుకేనని, ప్రపంచాన్ని భయపెట్టేందుకేనని స్పష్టం అవుతుందన్నారు. అమెరికా దాడి ప్రపంచ వ్యాప్తంగా ఘర్షణలను తీవ్రతరం చేస్తుందని, ప్రపంచ శాంతి పైన, సాధారణ ప్రజల జీవనోపాధి మీద వినాశకరమైన ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనా గాజా పై ఇజ్రాయిల్ దాడులను కూడా ఆపాలన్నారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని అందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్.లింగరాజు, డి ఎన్ వి డి ప్రసాద్, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ, నారపల్లి రమణారావు, ఎస్. మహంకాళీ రావు, ఎ.శ్యామలారాణి, అరుణ, ఆర్ వి ఎస్ నారాయణ, వై.కనకారావు, గొట్టాపు రవి కిషోర్, కట్టా భాస్కరరావు, పిచ్చుక ఆదిశేషు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు యర్రా శ్రీనివాస్ రావు, ముంగం అప్పారావు, పల్లి లింగరాజు, గడసాల వెంకటరమణ, ప్రసాదు, కాకర్ల శ్రీను, బి వీరభద్రం, నాగరాజు, సాయి, యు. రాంబాబు, నాగేశ్వరరావు, మురళి, లోవరాజు, యూ. శ్రీను, మాణిక్యాలరావు, దుర్గారావు, ఎం సిపిఐయు నాయకులు డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరం శ్రీ నాగమ్మ తల్లి అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నకంబాల

## అన్నసంతర్పణకు పదివేలు రూపాయలు నగదు,160 కిలోల బియ్యం విరాళం..





గోకవరం నివాస్ న్యూస్ ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం గ్రామంలోని ఐటీడీఏ కార్యాలయం వెనక ఉన్న శ్రీ నాగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, డబ్బు వాయిద్యాలతో, హారతులు పట్టి, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు పదివేలు రూపాయలు నగదు,160 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మనదేశం, ధర్మ పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు

దాసరి ధర్మ రాజు, బత్తుల నానాజీ, పనగటి రాంబాబు, పసల గణేష్, ఉంగరాల మణిరత్నం, నరాలశెట్టి తాతీయులు, నాగ రమేష్, వీరాంజలి, దేశాల నరేష్, మళ్ల అధిశేషు, కాకర దుర్గారావు, బుల్లబ్బాయి ఆలయం కమిటీ సభ్యులు సత్యవతి, సీతా మహాలక్ష్మి, కారుకోడి పూజ, భూలక్ష్మి, వెంకన్న, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థుల ఉన్నతికి కూటమి ప్రభుత్వ భరోసా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



తూర్పుగోదావరి జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యార్థుల ఉన్నతికి కూటమి ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరంలో రాజమండ్రి నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మెరిట్ విద్యార్థులకు విద్యోన్నతి పేరిట నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆనంద్ రీజన్సీ పందిరి ఫంక్షన్ హాలులో అభినందనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువనేత రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఏడాదిలోనే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రాజమండ్రి నగర పాలక సంస్థ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారని ఆయన అభినందించారు. వారిలో 126 మంది 500కు పైగా మార్కులు సాధించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు. ఇంతటి ఘనత సాధించిన విద్యార్థులకు తమ తరుపున మంచి బహుమతి ఇవ్వాలని భావించామని, వారందరికీ నగర పాలక సంస్థ తరుపున నగరంలోని ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల్లో ఉచితంగా ఇంటర్మీడియట్ చదివే అవకాశం కల్పిస్తున్నామని ఆయన ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిలో భాగంగా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. తాను మొదటి నుంచి చెబుతున్నట్లు భవిష్యత్తులో మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం డిమాండ్ బాగా పెరుగుతుందని, సీట్ల కోసం సిఫార్సు లెటర్లు ఇవ్వాల్సి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. నాలుగేళ్లలో ఇది జరిగి తీరుతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత, విద్యార్థుల చదువు పట్ల తీసుకుంటున్న శ్రద్ధ వల్ల ఇదంతా సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. పదోతరగతిలో మంచి మార్కులు సాధించిన కొంతమంది విద్యార్థులకు ఇటీవల ప్రతిభ అవార్డులు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధనతో పాటు వారి చదువు పూర్తవగానే ఉద్యోగాలు కూడా కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. విశాఖలో ఇప్పటికే టీసీఎస్ ఏర్పాటు చేస్తున్నారని, పదివేల మందికి ఉద్యోగాలు ఇస్తారని, త్వరలో కాగ్నిజెంట్ కూడా ఏర్పాటు కానుందని, దీని ద్వారా 8 వేల ఉద్యోగాలు లభిస్తాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర రాజధాని అమరావతితో పాటు ప్రతి జిల్లాలోను ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, వివిధ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని ఆయన అన్నారు. తనవంతుగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నామని, తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఉచితంగా ఇప్పిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుటుందని, దీనికి విద్యార్థులు, యువత సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, నగర పాలక సంస్థ అధికారులు, అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మహిళల శక్తి యాప్ గురించి పోలీస్ వారి అవగాహన సదస్సు





తూర్పుగోదావరి జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి గోకవరం బస్టాండ్ దగ్గర గల రాజమహేంద్రి జూనియర్, డిగ్రీ మరియు పీజీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శక్తి యాప్ గురించి దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పి కే.వి.వి. సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు చేత వారి ఫోన్ లో శక్తి యాప్ ని డౌన్లోడ్ చేసుకొని ఏ విధంగా శక్తి యాప్ ని ఉపయోగించాలి అన్నది వారికి సవివరంగా వివరించారు. సందర్భంగా దిశ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు, విద్యార్థులు ఈ దిశ యాప్ ని ప్రతి ఒక్కరు వారి యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని వారికి ఏ విధమైన కష్టం వచ్చినా వెంటనే ఆ యాప్ ద్వారా పోలీస్ వారికి సమాచారం ఇచ్చినచో వెంటనే వారు వచ్చి వారికి కావలసిన రక్షణ ఏర్పాట్లు తక్షణం చేస్తారని అన్నారు. మహిళల యొక్క రక్షణ కోసం చట్టాలు చాలా కఠినంగా ప్రభుత్వం వారు చేశారని ఆ చట్టాలను విద్యార్థులకు విపులంగా వివరించి వాటిని మహిళలు ఉపయోగించుకొని వారికి వచ్చిన కష్టాలను తొలగించుకోవాలని సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై అమీనా బేగం మాట్లాడుతూ ఎప్పుడూ మహిళలు విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని ఈ కొత్తగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ లో ఎవరైనా ఒంటరిగా మహిళ ఎక్కడికైనా వెళ్లేటప్పుడు సమాచారం ఇస్తే వారి ప్రయాణం అనుకూలంగా లేకపోతే వారికి రాత్రిపూట వసతి కూడా అందిస్తామని చెప్పారు. మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ చాగంటి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కళ్ళు యాప్ ని డౌన్లోడ్ చేసుకొని వారి సెల్ఫోన్లో దానిని ఏ విధంగా ఉపయోగించాలి అనే దానిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థినిలు ఇంటి దగ్గర నుంచి కళాశాలకు వచ్చినప్పుడు కళాశాల నుండి ఇంటికి వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఫోన్ చేయలేని పక్షంలో ఫోన్ ని ఐదు సార్లు కదిపితే ఆటోమేటిక్గా ఆ యాప్ ఉన్నవారి నుండి పోలీస్ స్టేషన్ కి సమాచారం వెళుతుందని వెంటనే పోలీసులు వారిని రక్షించడానికి అవకాశం ఉందని చెప్పారు. కళాశాల డైరెక్టర్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ విద్యార్థులు వాళ్ళ సొంత మొబైల్స్ లో పనికిరాని యాప్స్ ని డౌన్లోడ్ చేసుకోకుండా పనికి వచ్చే యాప్స్ ని డౌన్లోడ్ చేసుకొని వారి స్వీయ భద్రతను వారే చూసుకోవాలని అన్నారు. అలాగే విద్యార్థుల యొక్క పర్సనల్ ఇన్ఫర్మేషన్ ని గోప్యంగా ఉంచుకోవాలని ఎవరికీ షేర్ చేయకూడదని అలా చేసినచో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దానిని గమనించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ పి.ఓ డివి వెంకట్రావు, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉమెన్ కానిస్టేబుల్ వాణి తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ప్రచారాలను నమ్మకండి

## వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి





తూర్పుగోదావరి జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి మంచి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంది... ఆర్పిలకు నూతన ట్యాబ్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల... బోగస్ ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, మంచి ప్రభుత్వం ప్రజలకు మంచే చేస్తుందని, రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు ఉదయం గోరంట్ల కార్యాలయం నందు మెప్మా సంస్థ సీవోలు, ఆర్పీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత చైతన్యవంతంగా తెలియజేయాలని మహిళలకు అనేక సౌకర్యాలు కల్పిస్తూ మహిళల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రం చిన్నాభిన్నం అయిపోయిందని ఆర్థిక వ్యవస్థలన్నీ గాడి తప్పయని తెలిపారు. అన్ని వ్యవస్థలను సరిచేస్తూ ఒకపక్క రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూనే మరోపక్క పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం అమ్మబడి పేరుతో విద్యార్థులను దగా చేసిందని, ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్న ఒకరికి మాత్రమే 13 వేల రూపాయలు వేసిందని, ఈనాడు కూటమి ప్రభుత్వం ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్న ప్రతి ఒక్కరికి 13 వేల రూపాయలు తల్లుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని, మరొక రెండు వేల రూపాయలను స్కూల్ అభివృద్ధి చేయడానికి ఉపయోగిస్తున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, రాబోయే రోజుల్లో శ్రీనిధి ద్వారా కొంత సొమ్మును చదువుకునే విద్యార్థులకు లోన్ అందించే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. సులభతరంగా పని చేసుకునే వెసులుబాటు కల్పించేందుకు, ఈరోజు ప్రభుత్వం 33 వేల రూపాయల విలువ చేసే నూతన ట్యాబ్ ఫోన్ లను అందిస్తుందని టెక్నాలజీని ఉపయోగించుకుంటూ, నూతన విధానాలను అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఆర్పీలందరికీ నూతన ట్యాబ్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, మెప్మా సి.ఎం.ఎం రామలక్ష్మి, సి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు

# కె.జి.ఆర్.ఎల్. కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం






భీమవరం: నివాస్ న్యూస్ ప్రతినిధి ,భీమవరం కె.జి.ఆర్.ఎల్. కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, భీమవరం సేమినార్ హాలులో వైద్య శిబిరం ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీతో అనుసంధానం అయ్యే కాలేజీలలోని అధ్యాపకులు ,అధ్యాపకేతర అందరూ రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి పరీక్షలు వంటి సాధారణ వైద్య తనిఖీలు నిర్వహించబడ్డాయి. అర్హత కలిగిన వైద్యులు, ఆరోగ్య నిపుణులు (ఒమిక్స్ భీమవరం) నేరుగా తనిఖీలు నిర్వహించారు. కె.జి.ఆర్.ఎల్. కాలేజ్ ఆఫ్ ఫార్మసీ తరఫున ప్రతి సంవత్సరం సాధారణ వైద్య పరీక్షల కోసం ఈ వైద్య శిబిరాన్ని పరిపాటిగా నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కవల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డి. రాఘవ , వైస్ ప్రిన్సిపాల్ కె. నిర్మల , యు బి ఎ కోఆర్డినేటర్ జి. ప్రవీణ్ , ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ జి. ఎడ్వర్డ్ , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎ. లోకేష్ , ప్రెస్ అండ్ మీడియా కోఆర్డినేటర్ పి. నాగ శ్రావణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతిలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు విద్యామందిర్ పాఠశాలను సందర్శించిన దేవస్థానం కమిషనర్ కే రేఖ





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా అమరావతి 26/ 6/ 2025 గురువారం ఉదయం ప్రార్థన కాలాంశమునందు శ్రీ బాల చాముండికసమేత అమరేశ్వర స్వామి దేవస్థాన కమిషనర్ కె రేఖ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశు విద్యామందిరాలు గొప్ప సంస్కార కేంద్రాలుఅని, శిశు మందిరాలలో చదువుకున్న విద్యార్థులు మంచి పౌరులుగా, గొప్ప సంస్కారవంతులుగా ఎదుగుతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా 24 వేలకు పైగా శిశుమందిరాలు నడపబడుతున్నాయని ఇది మన దేశానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. స్థానిక శిశు మందిరం యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో

పాఠశాల సమితి అధ్యక్షులు పులిపాటి వెంకట పవన్ కుమార్, కార్యదర్శి కౌశిక ప్రసాద్, కాకాని జనార్ధన్ ప్రధానోపాధ్యాయులు కోలా వెంకటేశ్వరరావు, గాజుల నరేంద్ర పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు వ్యతిరేకంగా మానవహారంగా ఏర్పడిన ఎంపీడీవో, తహశీల్దార్ ఇతరులు...

## యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి... ఎంపీడీవో సరోజనిదేవి... డ్రగ్స్



రెంటచింతల నివాస్ న్యూస్ ప్రతినిధి రెంటచింతల, (జూన్ 26 ) : మత్తు జీవితాలను చిత్తు చేస్తుందని ఫలితంగా కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని ఎంపీడీవో కె. సరోజనిదేవి హెచ్చరించారు. గురువారం సాగరమాత కళాశాల విద్యార్థులతో పురవీధుల్లో ర్యాలీ అనంతరం మానవ హారంగా ఏర్పడి గంజాయి. డ్రగ్స్ కు బానిసలుగా మారడం వలన సమాజం నాశనమౌతుందని తీవ్ర అనార్యోగం పాలవుతున్నారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఎలీషా రాజ్, తహశీల్దార్ మేరి కనకం, ఎంఈవో శివనాగేశ్వరరావు, ఈవోపీ ఆర్డీ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, సుమంత్ రెడ్డి, రాయపరెడ్డి, రామకృష్ణ, శివ ప్రభురాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ రఫీకి నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే





నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం దగదర్తి మండలం యలమంచిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,దగదర్తి మండలం ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మరియు టీవీ రిపోర్టర్ మహమ్మద్ రఫీ భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు..కుటుంబ సభ్యులను పరామర్శించారు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..

మహమ్మద్ రఫీ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు..

# మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం..మెరైన్ పోలీస్..



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 26: అంబేద్కర్ కోనసీమ జిల్లా, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ డి ఐ జి గోపినాథ్ జెట్టి ఆదేశాలు ప్రకారం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అంతర్వేది మెరైన్ సీఐ అల్లు నవీన్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ర్యాలీని నిర్వహించారు. సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో, మల్కిపురం మండలం గూడపల్లి పల్లెపాలెం, కేశనపల్లి గ్రామ లలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసినారు. ఈ సదస్సులో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 26 న ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారని, మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తము గా ఆందోళనలు మిగిలిపోయాయని, ఇవి లక్షలాది మంది వ్యక్తులు, కుటుంబాలు, సమాజాలను ప్రభావితం చేస్తున్నాయని, అదే విదంగా మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, ఆరోగ్య ప్రభావాలు గురించి సీఐ నవీన్ వివరించారు. మాదక ద్రవ్య దుర్వినియోగం సంబందించిన ఏ సమాచారం అయినా 1972 అను టోల్ ఫ్రీ నెంబర్ కు తెలిచేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో మెరైన్ సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

# సీతం ఇంజినీరింగ్ కళాశాలలో మానసిక ఆరోగ్యం - మానవ సంబంధాలపై సదస్సు

విజయనగరం : సీతం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, కెరీర్ అభివృద్ధి తదితర అంశాలపై విశేష అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా బెంగళూరుకు చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డా. పద్మాక్షి లోకేష్ హాజరై ముఖ్య ప్రసంగం నిర్వహించారు. డా. పద్మాక్షి మాట్లాడుతూ, ప్రస్తుత యువతరం తీవ్ర ఒత్తిడి, ఒంటరితనంతో పాటు మానసిక అలసటకు లోనవుతుండడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. స్థిరమైన ఉద్యోగ అవకాశాల లేకపోవడం, సామాజిక భద్రతా వలయాల తక్కువ వేతనంతో యువత ఒంటరిగా పోరాడే పరిస్థితిలో ఉన్నారని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రేమ సంబంధాల విషయంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, భావోద్వేగ నిర్ణయాలు వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. లక్ష్యంపై దృష్టి పెట్టడం, జీవితాన్ని సమర్థవంతంగా నడిపించేందుకు సానుకూల దృక్పథం కలిగి ఉండడం ఎంతో అవసరమని చెప్పారు.

# కాంతార హీరోయిన్ కు కోర్టులో ఊరట.. ఏం జరిగిందంటే?



కాంతార సినిమా కన్నడ, తెలుగు అలా అన్ని భాషల్లో సూపర్ హిట్ కావడంతో ఇండస్ట్రీలో సప్తమి గౌడ పేరు మారుమోగింది కాంతార మూవీతో ఒక్కసారిగా పాపులారిటీ సంపాదించుకుంది హీరోయిన్ సప్తమి గౌడ. ఆ సినిమాలో డీ గ్లామర్ రోల్ లో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. శారీలో, పోలీస్ గార్డ్ గెటప్ లో పల్లెటూరి పిల్లలా ఫిదా చేసింది. కాంతార సినిమా కన్నడ, తెలుగు అలా అన్ని భాషల్లో సూపర్ హిట్ కావడంతో ఇండస్ట్రీలో సప్తమి గౌడ పేరు మారుమోగింది. తన కెరీర్ లో రెండో సినిమాతోనే మంచి క్రేజ్ దక్కించుకుంది. కాంతార తర్వాత వివేక్ అగ్నిహోత్రి తెరకెక్కించిన వ్యాక్సిన్ వార్ లో యాక్ట్ చేసింది. ఆ సినిమాతో కూడా హిట్ అందుకుంది. ఇప్పుడు సప్తమి టాలీవుడ్ లో ఫస్ట్ స్ట్రయిట్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. యంగ్ హీరో నితిన్ తమ్ముడు సినిమాలో యాక్ట్ చేస్తోంది. యాక్టింగ్ కు గట్టిగా మంచి స్కోప్ ఉన్న రోల్ లో ఆమె కనిపించనున్నట్లు ఇండస్ట్రీ లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది కరెక్టేనా? తాజాగా సప్తమి గౌడ వార్తల్లో నిలిచింది. కన్నడ నటుడు శివరాజ్ కుమార్ ఫ్యామిలీకి చెందిన మరో హీరో యువరాజ్ కుమార్ భార్య శ్రీదేవి భైరప్ప.. సప్తమిపై సంచలన వ్యాఖ్యలు చేసింది. రీసెంట్ గా యువరాజ్ కుమార్, శ్రీదేవి విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ సమయంలో తన భర్త.. సప్తమి గౌడతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ఆరోపించింది. ఆమె చాలా అమాయకంగా కనిపిస్తుందని, కానీ నిజానికి ఆమె క్యారెక్టర్ వేరని ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో శ్రీదేవి ఆరోపణలపై సప్తమి గౌడ స్పందించింది. తనపై శ్రీదేవి తప్పుడు ఆరోపణలు చేస్తుందంటూ బెంగళూరు కోర్టును ఆశ్రయించింది. శ్రీదేవి భైరప్పపై కోర్టులో కేసు వేసింది. పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేసినందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. దీంతో కోర్టు సప్తమి పిటిషన్ పై విచారణ చేపట్టింది. శ్రీదేవి భైరప్పకు నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు మరోసారి చేయవద్దని ఆదేశించింది. కోర్టు తీర్పుతో సప్తమి గౌడకు ఇప్పుడు ఊరట లభించినట్లు అయింది.

# ఆ నలుగురితో మెగాస్టార్ చిరంజీవి



అదే సమయంలో మరో రెండు కొత్త ప్రాజెక్ట్‌లకు సంతకం చేసినట్లు చరణ్ తాజా ఇంటర్వ్యూలో ధృవీకరించారు. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాల చిత్రీకరణలపై దృష్టి సారించారని వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో మరో రెండు కొత్త ప్రాజెక్ట్‌లకు సంతకం చేసినట్లు చరణ్ తాజా ఇంటర్వ్యూలో ధృవీకరించారు. ఈ నాలుగు ప్రాజెక్ట్‌ల వివరాలను వెల్లడించడానికి చరణ్ నిరాకరించగా, ఊహాగానాలు జోరందుకున్నాయి. చిరంజీవి ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో ఫాంటసీ యాక్షన్ డ్రామా 'విశ్వంభర' చేస్తున్నాడు. గాడ్ ఫాదర్, తని ఒరువన్ చిత్రాల దర్శకుడు మోహన్ రాజాతో కలిసి పనిచేయాలని కూడా భావిస్తున్నారు. సర్దార్ దర్శకుడు పి.ఎస్ మిత్రన్‌తో చర్చిస్తున్నారని కథనాలొచ్చాయి. నాలుగో ప్రాజెక్ట్ ఎవరితో అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇటీవల చిరు రీమేక్‌ల నుండి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. దానికి బదులుగా చురుగ్గా ఒరిజినల్ స్క్రిప్ట్‌లను వింటున్నాడు.. కొత్త జానర్‌లను అన్వేషిస్తున్నాడు. చిరు తదుపరి మెగా ప్రాజెక్ట్‌లపై మరింత స్పష్టత కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చిరు పుట్టినరోజు ఆగస్టు 22న వెల్లడి కావచ్చని భావిస్తున్నారు. అదే సమయంలో 'విశ్వంభర' 2025 సంక్రాంతికి విడుదల కానుంది. నేటితరం స్టార్లతో పోటీపడుతూ చిరు వరుస చిత్రాలకు సంతకాలు చేస్తున్నారు.

# నానితో సినిమా.. లాభాలే లాభాలు!



అయితే నాని సినిమా అంటే చాలు.. సినీ ప్రియులు మినిమమ్ హిట్ అని ఫిక్స్ అయిపోతారు. ఎలాంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చిన హీరో నాని.. తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. వరుస సినిమాల్లో నటిస్తూ తనదైన శైలిలో అలరిస్తున్నారు. గత ఏడాది దసరా, హాయ్ నాన్న సినిమాలతో సందడి చేసిన నాని.. ఇప్పుడు మూడు నాలుగు ప్రాజెక్టులను లైన్ లో పెట్టేశారు. ప్రస్తుతం సరిపోదా శనివారం సినిమా చేస్తున్నారు. త్వరలోనే ఆ మూవీతో సందడి చేయనున్నారు. అయితే నాని సినిమా అంటే చాలు.. సినీ ప్రియులు మినిమమ్ హిట్ అని ఫిక్స్ అయిపోతారు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ లో నానికి వేరే లెవెల్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. దర్శకుడు ఎవరైనా.. తనలోని టాలెంట్ ను అంతా బయట పెట్టేస్తారు నాని. డైరెక్టర్ సీన్ చెప్పడం లేటు.. నాని జీవించేస్తారనే టాక్ ఉంది. డైరెక్టర్ హీరో అని ఆయనను అంటారు.

## నివాస్ సినిమా న్యూస్



కుషితా హాట్ ఇన్ పింక్